# గోపి

## కవిత్వం-III
(1967-2009)



మరో ఆకాశం • అక్షరాల్లో దగ్ధమై • దీపం ఒక ఏకాంతం
• గోవాలో సముద్రం • వాన కడిగిన చీకటి

# గోపి కవిత్వం - III

(1967 - 2009)

మరో ఆకాశం, అక్షరాల్లో దగ్ధమై, దీపం ఒక ఏకాంతం,
గోవాలో సముద్రం, వాన కడిగిన చీకటి

**షష్ట్యబ్ది పూర్తి సందర్భం**

*సంపాదకులు*

**ఎన్. అరుణ**

**అభవ్ ప్రచురణలు**
హైదరాబాద్
25, జూన్ 2010

# Gopi Kavithvam-III (1967-2009)

*Collection of Poetry by N.Gopi*

**Edited by N. Aruna**


Date of Edition : **25 June 2010**

Cover Design : **Ramana G.V.**

Price : **Rs. 250/-**

For Copies

**Smt. N. Aruna**
H.No.13-1/5B
Srinivasapuram
Ramanthapur
Hyderabad - 500 013
Phone:040-27037585

&

**Vishalandhra Publishing House**
and its all Branches

*Printed at:*
**VIPLA COMPUTER SERVICES**
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044.
Ph : 040-27677078, 27676910, 27654003
E-mail: viplavision@gmail.com

# గ్రంథ సూచి


| | | |
|---|---|---|
| 2004 | మరో ఆకాశం | 7 - 60 |
| 2006 | అక్షరాల్లో దగ్ధమై | 61 - 170 |
| 2007 | దీపం ఒక ఏకాంతం | 171 - 243 |
| 2008 | గోవాలో సముద్రం | 245 - 275 |
| 2009 | వాన కడిగిన చీకటి | 277 - 337 |

# విషయసూచిక


1. తేడా ........ 15
2. వేల్స్ ........ 16
3. ఐరన్ బ్రిడ్జి ........ 17
4. ది బ్లైండ్ ........ 19
5. పొద్దున్నే ........ 21
6. బాబూరావుగారూ! ........ 22
7. హే ఆన్ వై ........ 24
8. జీరో ........ 26
9. WINDEE....Z.. ........ 27
10. ఆ పువ్వు ........ 28
11. ఆక్స్‌ఫర్డ్ ........ 29
12. కక్ష్య ........ 31
13. ఫ్యూజన్ ........ 32
14. అక్టోబరు 10 ........ 33
15. జారిన కళ్లెం ........ 35
16. వీకెండ్ ........ 36
17. వర్డ్స్‌వర్త్ ........ 38
18. డిలాన్ థామస్ ........ 42
19. ది జర్నీ ........ 44
20. సన్నీడే ........ 46
21. కారులో బోటు షికారు ........ 48
22. స్పానిష్ ఆమ్లెట్ ........ 50
23. షేక్స్పియర్ ........ 51
24. లండన్ ........ 53

# తేడా

హనీ!
పొద్దున్నుంచి ఒకటే మాట్లాడుతున్నావు
ఓసారి సన్నీ
కాసేపట్లో క్లౌడీ
కాస్త దూరం వెళ్తే రెయినీ
మాటిమాటికీ ఇలా మాట మారుస్తున్నావు
యూరోపు వాతావరణమంటే ఇదా!
బడాయి చాలుగానీ
నాలా ఎండలా మాట్లాడు!
నాలా వానలా ప్రవహించు!!

**30-10-2003**

# వేల్స్

ఎత్తుపల్లాల సుందరదేశంలో
హత్తుకునే దృశ్యాలెన్నో!
రక్తనాళాల్లా సాగే కాలువల్లో
స్పందించే సరిగమలెన్నో!!
పొగమంచును చీల్చలేని సూర్యుడికన్నా
చందమామే నయమనిపిస్తుంది.

ఎంత వేగంగా పరిగెత్తినా
నది నీవెంటే వస్తుంది.
ఈ హరిత మహాసముద్రం
కళ్లకు ఆకుపచ్చని కాటుక పూస్తుంది.
జల్లుల జలతారు తెరలకు
రవిరశ్మి చమ్కీలు కుటిందెవరో!

చలి కాబోలు!
కొండలు
మబ్బుల కంబళ్లు కప్పుకున్నాయి.
దేహం నిరాకారమై
అంతటా వ్యాపిస్తే బాగుండును.
ఈ పువ్వు
మరింత ప్రజ్వలమై
నే పోగొట్టుకున్న ఆత్మకు
దారి చూపిస్తే బాగుండును.

**4-10-2003**

ఇంగ్లండు, నార్త్ ఐర్లండ్, వేల్స్, స్కాట్లండ్ ప్రాంతాలను యునైటెడ్ కింగ్‌డమ్ అంటారు. వీటిలో ఆయా జాతులవాళ్లు నివసిస్తారు. ఇంగ్లండు తప్ప మిగతా వారివి ఒకే రకమైన ఆచార సంప్రదాయాలు. భాషా కుటుంబం ఒకటే. ఇంగ్లీషువారు ప్రొటెస్టెంట్లు. ఐర్లండ్, వేల్స్‌వారు రోమన్ క్యాథలిక్స్. ఇంగ్లండుకు వేల్స్‌కు మధ్య నల్లకొండల వరుస (Black Mountains). కొండలూ, లోయల్తో వేల్స్‌దేశం నయన మనోహరంగా వుంటుంది.

# ఐరన్ బ్రిడ్జి

పేరుకే ఇనుప వంతెన
నిజానికిది
సవర్న్‌నది అలల కురులను
అంతెత్తు నుంచి సవరించే దువ్వెన.
అర్ధచంద్రుడిని బోర్లిస్తే
ఏర్పడిన అంతెత్తు గుమ్మం.
హరివిల్లు ఘనీభవిస్తే విరిసిన
వోక్‌రంగుల హర్మ్యం.
కిందనీళ్లు నేరుగా ప్రవహిస్తే
అడ్డంగా
నాగరికత వరదలై పారిన అరుదైన దీవెన.

పేరుకే ఇనుప వంతెన
పువ్వుల్లాంటి పిల్లల్ని స్కూలుకి పంపిస్తుంది.
ప్రేమసందేశాలు గాలులై సోకితే
తీగలా మెత్తబడుతుంది.
వంతెనా వాగూ
వీటి అనుబంధం ఈనాటిదా
రెండు శతాబ్దాలంటే
అనంతకోటి శబ్దాలు కదా!
అదిగో సవర్న్
వలయంలా తిరుగుతుంది
గుర్రండెక్క ఆకృతిలా
కదం తొక్కాలని కాబోలు
సేతువు కౌగిలిలో సేదతీరాలని కాబోలు.
నీటి విన్యాసాల వెనక
ఎత్తైన వృక్ష కుడ్యాల క్యాన్వాసులు.

ఆ యెత్తున కొండమీద
హరితాంబరాల దీప్తులు.
ఈ అంతస్తులు
ఏ అనంత లోకాలకు చేరుస్తాయో!
అదేమిటి
ఎక్కడినుంచి ఆ పొగ!
ఎడమ పక్క
అడివి దేహం మీద బొబ్బలు లేస్తున్నాయి.
బాబూరావుగారూ!
మీరెన్నైనా చెప్పండి
ధ్వంసకాండ కొనసాగుతున్నది
అటు చూడండి!
ఇనుప వంతెన
సాయంత్రంతో ఎరుపెక్కి చూస్తున్నది.
ఉక్కు హస్తాలెత్తి
గర్జిస్తున్నది.

**4-10-2003**

ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి ఐరన్‌బ్రిడ్జి. 1779లో నిర్మించారు. దీని ద్వారా ఇవతలివైపున ఉన్న ఉక్కు కొలుములకు (Foundaries) అవతలి వైపు నుంచి బొగ్గు సరఫరా అయ్యేది. ఇంగ్లండు పారిశ్రామీకరణకు తోడ్పటం దీని చారిత్రక ప్రత్యేకత.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2239**

* * *